

# నాయకులు ప్రజలకు అండగా ఉండాలి

3లో

- పెండింగ్ పనులపై కార్పొరేటర్లతో సమీక్ష
- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

సోమవారం 11, నవంబర్ 2024

పేజీలు: 04

# బీసీల చైతన్యం కోసం త్వరలో పాదయాత్ర

## బీసీ పొలిటికల్ జేఏసీ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



బీసీల చైతన్యం కోసం త్వరలో ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర చేపడతానని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు. ఆదివారం వనపర్తి పట్టణంలోని నాగయ్య రెసిడెన్సీలో బిసి పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాచాల హాజరై మాట్లాడారు.. వివరాలు 2లో..



# మూసి ప్రక్షాళనకు మేం వ్యతిరేకం కాదు..

- మూసీలో మంచినీరు వచ్చే విధంగా చేయాలి
- పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని వేగవంతం చేయండి
- కంటోన్మెంట్‌లో పార్కుల అభివృద్ధికి కృషి చేస్తా..
- మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్

2వ పేజీలో..

# ఎస్సీ వర్గీకరణను నిర్లక్ష్యం చేస్తే గూటం దెబ్బ చూపిస్తాం

- ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మరో మరో పోరాటానికి సిద్ధం
- రేవంత్ రెడ్డి మాలలకు ఒత్తిడికి తలొగ్గడం వల్లే వర్గీకరణ జాప్యం
- చేవెళ్ళ డిక్లరేషన్ ను ధిక్కరించి మాట్లాడుతున్న నేతలను, కాంగ్రెస్ పార్టీ నుండి ఎందుకు సస్పెండ్ చేయడం లేదు?
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ

3



# బీసీల చైతన్యం కోసం త్వరలో ..

# పాదయాత్ర

## బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

**బీసీల చైతన్యం కోసం త్వరలో ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర చేపడతానని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు. ఆదివారం వనపర్తి పట్టణంలోని నాగయ్య రెసిడెన్సీలో బిసి పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాచాల హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుల గణన చేపట్టడం హర్షణీయమని, ప్రతి ఒక్కరూ కుల గణనకు సహరించాలని కోరారు.**

రాష్ట్ర వ్యాప్తంగా బీసీల అభివృద్ధి కోసం ఎన్నో నిర్ణయాలు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి పాలమూరు జిల్లాలో మాత్రం బీసీలను విస్మరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు సమగ్ర కుల గణన చేపట్టి బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని కృషి చేస్తుంటే...మరోవైపు కొంతమంది నాయకులు మాత్రం బీసీలను అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలో బీసీలపై ఇంకా వివక్ష కొనసాగుతూనే ఉందని, బీసీలను రాజకీయంగా ఆర్థికంగా అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. త్వరలో చేపట్టబోయే పాదయాత్రకు అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలు, రూట్ మ్యాపుపై చర్చించేందుకు అన్ని మండల కేంద్రాల్లో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, బిసి పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, రాఘవేందర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కోళ్ల వెంకటేష్, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ఎబిజె సత్యం సాగర్, ఎరుకల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బలరాం, సూగురు మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, యాపర్ల మాజీ ఎంపీటీసీ, విక్రమ్ గౌడ్, వై-శాఖపూర్ మాజీ సర్పంచ్ రవి కుమార్ యాదవ్, వాల్మీకి సంఘం జిల్లా నాయకులు రామకృష్ణ నాయుడు, యాదవ సంఘం జిల్లా నాయకులు పరుశు రాం యాదవ్ గౌడ సంఘం నాయకులు రవీందర్ గౌడ్, సూగురు శ్రీనివాస్ గౌడ్, మేఘనాథ్ గౌడ్ ,మత్స్య సంఘం జిల్లా నాయకులు గువ్వల చెన్నయ్య, శివ కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మూసి ప్రక్షాళనకు మేము వ్యతిరేకం కాదు, మూసీలో మంచినీరు వచ్చే విధంగా చేయాలి

### పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని వేగవంతం చేయండి.

### కంటోన్మెంట్ లో పార్కుల అభివృద్ధికి కృషి చేస్తా

### మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్.



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 10:**

దేశ సమగ్రత అభివృద్ధి, ఆత్మ గౌరవం ప్రపంచ చిత్రపటం మీద నిలవాలంటే, మోడీకి మరింత బలం చేకూర్చాల్సిన అవసరం ఉంది అని, మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం నాడు కంటోన్మెంట్ నియోజకవర్గం 6వ వార్డు భవనకాలనీలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు బానుక నర్మద మల్లికార్జున్ సహకారంతో, నిర్మల్ జైన్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ కార్యక్రమని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈటల రాజేందర్ హాజరై ఆయన మాట్లాడుతూ... గతంలో ఎన్నడు లేని విధంగా కంటోన్మెంట్ లో బిజెపి పార్టీకి ఓటు బ్యాంకు పెరిగిందని, పార్టీ నాయకులు కార్యకర్తలు సభ్యత్వ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏ కష్టం వచ్చినా మీ వెంట మేముంటామని ప్రజలకు ఈటెల హామీ ఇచ్చారు. మూసి ప్రక్షాళనకు మేము వ్యతిరేకం కాదు అని, మూసిలో పారాల్సింది మురికి నీరు కాదు అని, తాగే నీరు రావాలని మేము కోరుకుంటున్నామని అన్నారు. సంక్షేమ పథకాల పేరిట ప్రజలు మోసం చేసి, హైడ్రా పేరిట పేదల ఇల్లు కొలుగొట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు గుణపాఠం చెప్తారని అన్నారు. బోర్డు మాజీ ఉపాధ్యక్షులు భానుక నర్మద మల్లికార్జున్ మాట్లాడుతూ... 6వ వార్డులో సుమారుగా 500 మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారని అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు కు ఎంతోమంది పార్లమెంటు సభ్యులు వచ్చి పోయారు కాని, ఎవరు కూడా అభివృద్ధి చేయలేదని తెలిపారు. 6వ వార్డులోని ఉన్న పార్కులన్నిటికీ ఎంపీ నిధులు ఇవ్వాలని ఆయన ఈటల రాజేందర్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన ఈటలకు వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ సభ్యులు జె. రామకృష్ణ, కంటోన్మెంట్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ వంశ తిలక్, మాజీమంత్రి డాక్టర్ విజయ రామారావు రాజు, భానాల శ్రీనివాస్ రెడ్డి, 6వ వార్డు బీజేపీ పార్టీ అధ్యక్షుడు అజయ్ గౌడ్, సాయి ప్రకాష్, నరేందర్, భవన కాలనీ, అమర జ్యోతి కాలనీ, సోనాలి కాలనీ, పద్మజ కాలనీలకు చెందిన కాలనీ వాసులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రామిక విజ్ఞాన కేంద్రము స్కూల్ పిల్లల పండగ




**ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) నవంబర్ 10**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో శ్రామిక విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో స్కూల్ నందు నేడు పిల్లల పండగ కార్యక్రమం జరుపబడింది ఇట్టి కార్యక్రమంలో మన సదాశివపేట పట్టణం నుండి నాట్య శిల్పి డాన్స్ అకాడమీ నుండి వెళ్లినటువంటి నృత్య కళాకారులు అక్కడ జరిగినటువంటి జూనియర్ క్లాసికల్ డ్యాన్స్ విభాగంలో నక్షిక అండ్ టీం మొదటి బహుమతి పొందడం జరిగింది . దీనికీ సమన్వయకర్తలుగా డ్యాన్స్ టీచర్ భాగ్యరేఖ మేడంగారు బబిత మేడం గారు మరియు యూసుఫ్ సార్ గారు వ్యవహరించారు..

# పార్టీ నాయకులు ప్రజలకు అండగా ఉండాలి





## పెండింగ్ పనులపై కార్పొరేటర్లతో సమీక్ష.

### కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ 10:** నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన కార్పొరేటర్లు, పార్టీ నాయకులు అండగా ఉండలని, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని కార్పొరేటర్లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. డివిజన్ లోని సమస్యలను జరుగుతున్న అభివృధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ... గత ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టి రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలను ఎప్పటికీ మరువకూడదని తెలిపారు. కార్పొరేటర్లు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా పనిచేయాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ పెండింగ్ పనులను పూర్తి చేసే విధంగా నిధులు ఎక్కడైనా కొరత ఉంటే వెంటనే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని నిధులు కేటాయించి ఆ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ... ఆరు సంక్షేమ పథకాలతో ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వంపై, ప్రజల పక్షాన ఉండి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, పగుడాల శిరీష, సభియ గౌసుద్దిన్, మందడి శ్రీనివాసరావు, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు, తూము శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు...

# జంతర్ మంతర్ వద్దకు కదలిరండి



## బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్

### న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి ) నవంబర్ 10**

ఢిల్లీలో ఎర్రకోట వద్ద జాతీయ జెండా నినాదాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడడం కోసం, తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం గత పాలకుల అవినీతిని అంతం చేసేందుకు శ్రీకారం చుట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలుపుతూ మాట్లాడుతున్న బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యాన్ని మొండి వైఖరిని అంతం చేసేందుకు నడుం బిగించి ఎర్రకోటలో స్వాతంత్ర సమరయోధుల ఆశయ స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో స్వాతంత్ర సమరయోధుల మెగా పిరమిడ్ నిర్మాణాన్ని నిర్మించాలని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర సమరయోధుల సాహిత్యాన్ని నర నరాల్లోకి అందించాలని త్రివర్ణ మూడు రంగుల జెండాను ఊపుతూ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ తూర్పు జయప్రకాష్ రెడ్డి , మైనంపల్లి హనుమంతరావు , మధు యాష్ కి గౌడ్ , తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గ, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఫెరోజ్ ఖాన్ సంపూర్ణంగా మద్దతు తెలుపుతూ ఎక్కడ తగ్గకుండా అష్టదిక్పాలకు లాగా తెలంగాణ రాష్ట్రంలో అవినీతిపరులకు గుణపాఠం చెప్తూ అభివృద్ధి పథంలో ముందుకెళ్లడం ఎంతో ఆనందదాయకమని అందుకు ఎల్లవేళలా తెలంగాణ నాలుగు కోట్ల ప్రజా పక్షాన ఉంటానని తెలియజేశారు. ఈ సందర్భంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ కాంటెస్టెడ్ ఎంపీ జి సాయ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర విలువలు తెలుసుకొని నాయకులు, అధికారులు తెలంగాణ నాలుగు కోట్ల ప్రజానీకానికి సంపూర్ణ న్యాయం చేసే దిశలో ముందుకు కొనసాగాలని అందుకు త్రివర్ణ జండా నినాదం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పిఎస్ఎస్ఎమ్ అధ్యక్షులు పి.సంగమేశ్వర్, పిరమిడ్ ధ్యాన గురువు బోధన్ సాయిల్ మాస్టర్,తెలంగాణ మహిళా సంఘాల నాయకురాలు పి.ఎఫ్.ఐ చైర్ పర్సన్ నిర్మల రాణి, యువజన సంఘాల నాయకులు శ్రీకాంత్, విద్యార్థులు మరియు వివిధ సంఘాల సంఘసంస్కర్తలు పాల్గొని నవంబర్ 11వ తేదీన జంతర్ మంథర్ వద్ద జరగబోయే సత్యమేవ జయతే మహా పిరమిడ్ ధ్యాన ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఎస్సీ వర్గీకరణను నిర్లక్ష్యం చేస్తే గూటం దెబ్బ చూపిస్తాం

**ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మరో మరో పోరాటానికి సిద్ధం**

**రేవంత్ రెడ్డి మాలలకు ఒత్తిడికి తలొగ్గడం వల్లే వర్గీకరణ జాప్యం.**

**చేవెళ్ళ డిక్లరేషన్ ను ధిక్కరించి మాట్లాడుతున్న నేతలను, కాంగ్రెస్ పార్టీ నుండి ఎందుకు సస్పెండ్ చేయడం లేదు ?.**

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ.**



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ 10:** ఎస్సీ వర్గీకరణను అమలు చేసి దేశంలోనే తెలంగాణను తొలి రాష్ట్రంగా నిలబెడుతామని అసెంబ్లీలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మాటను వంద రోజులు గడిచినా నిలబెట్టుకోలేదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గం 8వ వార్డు రిసాల బజార్ అంబేద్కర్ భవన్ లో మాదిగల ఆత్మీయ సమ్మేళనం ఇటిక శ్రీకిషన్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురావడంలో జాప్యం చేస్తున్నారని అన్నారు.కొంత మంది మాల ఎంఎల్ఏలు కాంగ్రెస్ పార్టీ విధానాన్ని , రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రకటనను , చేవెళ్ళ డిక్లరేషన్ ను ధిక్కరించి మాట్లాడుతున్న వారిని కాంగ్రెస్ పార్టీ నుండి ఎందుకు సస్పెండ్ చేయడం లేదు?? అని ప్రశ్నించారు.ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, కేఆర్ నాగరాజులు పెడుతున్న సభల వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రొత్భలం ఉందని అన్నారు.మాలల మాట విని ఎస్సీ వర్గీకరణ లేకుండానే టిచర్ ఉద్యోగాలు భర్తీ చేసి రేవంత్ రెడ్డి మాదిగ జాతికి ద్రోహం చేశాడని అన్నారు. అసెంబ్లీలో ఇచ్చిన మాటకే కట్టుబడి లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ ప్రజల్లో విశ్వాసం కోల్పోయడని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మరో పోరాటానికి మాదిగ ప్రజలు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్రజవాగ్గేయకారులు మాష్టర్ జీ, ఎమ్మార్పీఎస్ జాతీయ కలమండలి అధ్యక్షులు ఎన్.వై అశోక్, బిజెపి నాయకులు డా: వంశా తిలక్, బిజెపి పార్టి రాష్ట్ర కార్యవర్గ వర్గ సభ్యులు ఆరేపల్లి పరశురామ్, కళామండలి రాష్ట్ర అధ్యక్షుడు బచ్చులకూర స్వామి, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బైరపోవు శివ, స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు దుబ్బ మురళి, నవీన్, చిన్న, ఉమేష్, అరుణ్, బాలరాజ్, సుధాకర్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.